



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 12 జూన్ 2025

పేజీలు - 08

## మున్సిపాలిటీ ఆదాయం....

# పెంచేందుకు కృషి

### ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ ఆదాయం పెంచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ అనే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం పనుల శంకుస్థాపనల కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ప్రొద్దుటూరు నియోజక వర్గం నందు జరిగిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. ప్రొద్దుటూరు నియోజవర్గంలో జరిగిన పురోగతిపై రాబోవు నాలుగు సంవత్సరాలలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. సమావేశంలో ప్రతి శాఖకు సంబంధించి జరిగిన అభివృద్ధి పనులు, వచ్చే నాలుగు సంవత్సరాలలో చేయలవసిన అభివృద్ధి పనుల గురించి తెలిపారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ..వార్త 2 పేజీలో

## అందరికీ అందేలా కేంద్ర ప్రభుత్వం పథకాలు

జమ్మలమడుతు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి



8లో

# బదిలీల.. జాతర!



కడప బ్యూరో - మేజర్‌న్యూస్

**జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల జోరు సాగుతోంది. పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు స్థాన చలనం కలిగింది. జిల్లాలో గుర్తింపు పొందిన అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ప్రధానంగా వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యాన, మత్స్యశాఖ, మార్కెటింగ్, సహకార శాఖల అధికారులు బదిలీ జాబితాలో ఉన్నారు. బుధవారమే కొంతమంది అధికారులు రిలీవ్ అయ్యారు. ఇక తాసీల్దార్లు, మండల ఏఈలు, ఆర్టీసీ ఉద్యోగులు ఇలా అన్ని శాఖల్లో బదిలీలు జరిగాయి. ప్రస్తుతం జరుగుతున్న బదిలీలన్ని జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్లలోని ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఉమ్మడి జిల్లాలు, జోన్‌లు, మల్టీ జోన్‌లను మాత్రమే యూనిట్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది.**

రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. మొదట జూన్ 2 వరకు నిషేధాన్ని సడలిస్తున్నట్లు ప్రకటించింది. ఆ తరువాత పొడిగించింది. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారికి మార్పు తప్పనిసరని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. దీంతో జిల్లాలో ఉద్యోగుల బదిలీల పరంపర కొనసాగుతుంది. బదిలీల్లో భాగంగా వైఎస్సార్ కడప జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా పని చేస్తున్న అయితా నాగేశ్వరావు గుంటూరు డీఏఓగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో అన్నమయ్య జిల్లా వ్యసాయశాఖ మిగతా 2పేజీలో

- జిల్లా ఉన్నతాధికారుల బదిలీ
- వ్యవసాయ శాఖ జేడీగా చంద్రానాయక్
- ఎ.నాగేశ్వరరావు గుంటూరు డీఏఓగా..
- ఉద్యాన, మత్స్యశాఖ, మార్కెటింగ్, సహకార శాఖల అధికారులు కూడా..
- పలు శాఖల్లోను భారీగా స్థానచలనం

## ఇంటిలో ఉరి వేసుకొని...

# విద్యార్థి ఆత్మహత్య



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ప్రకాష్ నగర్‌లో నివసిస్తున్న దాసరి పవన్ కుమార్(20) ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎర్రగుంట్ల ఏఎస్ఐ గురుశంకర్ రెడ్డి బుధవారం తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల మేరకు దాసరి సుధాకర్, నీలమ్మ కుమారుడు పవన్ కుమార్ ప్రొద్దుటూరులోని సిబిఐటి కళాశాల యందు బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతూ ...మిగతా 2పేజీలో

## కడప, ప్రొద్దుటూరు ఎంఈఓలను సస్పెండ్ చేయాలి

8లో

## రోహిణి కార్తె ముగిసి మృగశిర కార్తె వచ్చేసింది

5లో

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

3లో

## దొంగతనం కేసులో బంగారు

# ఆభరణాలు రికవరీ



2లో

# ఇంటిలో ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాడు. సెల్‌ఫోన్ అధికంగా చూస్తున్నాడని తల్లిదండ్రులు మందలించారు. దీంతో మన స్థాపానికి గురై పవన్ కుమార్ ఇంటిలో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏ మేరకు మృతుని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలియజేశారు.

# మున్సిపాలిటీ ఆదాయం పెంచేందుకు కృషి

(మొదటి పేజీ తరువాయి)



5 సంవత్సరాల పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వీటితో పాటు మున్సిపల్ ఆదాయం పెంచే మార్గంలో బొల్లవరంలో వున్న మున్సిపల్ ప్లాట్లను అభివృద్ధి చేసి విక్రయించాలన్నారు. కుందూ పెన్నా వరద కాలువ పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రొద్దుటూరు రోడ్ల విస్తరణ, ప్రధాన రహదారులను ఫోర్ లైన్స్ రోడ్లగా మార్పు చేయనున్నామన్నారు. అదేవిధంగా రోడ్ల విస్తరణలో నష్టపోయే ప్రజలకు పరిహారం పై చర్చించామన్నారు. ప్రొద్దుటూరు పట్టణంతో పాటు మండలం, రాజుపాలెం మండలంలో కూడా రోడ్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యం కావడంతో కేంద్రం నుండి ఏపీ అభివృద్ధికి నిధులు వస్తున్నాయని వివరించారు. ప్రొద్దుటూరులో ఉర్దూ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అభివృద్ధికి ప్రణాళిక సిద్దం చేశామని, ప్రొద్దుటూరు నియోజవర్గ అభివృద్ధికి అధికారుల సహకారం కూడా అవసరమని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు ఎవరైనా ఏవైనా అభివృద్ధి పనులు కావాలని తన దృష్టికి తీసికొని వస్తే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున, తహశీల్దార్ గంగయ్య, ఎంపీడివో సూర్యనారాయణ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, తెదేపా ప్రజాప్రతినిధులు, నాయకులు, కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో బంగారు ఆభరణాలు రికవరీ

**కడప క్రైమ్ - మేజర్ న్యూస్**

మార్చి నెలలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో మార్చి నెల 15వ తేదీన గోపిరెడ్డి శివశంకర్ రెడ్డి ఇంటిలో గుర్తుతెలియని దొంగలు తన ఇంటిలోనికి ప్రవేశించి సుమారు 249 గ్రాముల బంగారు ఆభరణాలు దొంగిలించడం జరిగింది. సదరు కేసులో ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసులు ఇద్దరు ముద్దాయిలైన జంగా వెంకట్రావు, సుధాకర్ లను ఇతర జిల్లా పోలీసు వారి అరెస్ట్ చేయగా సదరు కేసులో ఈ దొంగతనానికి సంబంధించినటువంటి సమాచారం తెలుపబడి నందున వారిని పిటి వారెంట్ తోటి ప్రొద్దుటూరు కోర్టులో హాజరు పరిచి తిరిగి వారిని పోలీస్ కస్టడీ లోనికి తీసుకొని వారి ద్వారా ఈ దొంగతనానికి సంబంధించిన ఆభరణాలు వారి వద్ద నుంచి రికవరీ చేయడం జరిగింది. వీటిలో కొంత బంగారు ఆభరణాలను వాళ్ళ స్వలాభం కోసం అమ్మి వారి యొక్క సంత ఖర్చులకి వాడుకొని మిగిలిన బంగారు ఆభరణాలు బద్వేలు టౌన్ దాటిన తర్వాత అటవీ ప్రాంతంలో దాచబడి నందున, సదరు ముద్దాయిలు యొక్క ఒప్పుకోలు పంచనామా మేరకు వారు దాచబడిన బంగారు ఆభరణాలు పంచాయతీ దారుల సమక్షంలో సుమారు 180 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేయడం జరిగింది. ఈ కేసులో చిన్న చౌక్ పిఎస్ పరిధిలో జరిగిన దొంగతనానికి సంబంధించిన ఆభరణాలు కూడా రెండు రికవరీ చేయడం జరిగింది. మొత్తం బంగారు ఆభరణాలు 180 గ్రాములు అనగా 18 తులాలు రికవరీ చేయడం జరిగింది కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తమ యొక్క విలువైన ఆభరణాలు బ్యాంకుల్లో గాని లేదంటే లాకర్లో గాని భద్రపరచుకోవాల్సిందిగా ప్రొద్దుటూరు పోలీసు వారు తెలుపడమైనది. కడప ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలకు అనుగుణంగా ప్రొద్దుటూరు డిఎస్పి భావన ఉత్తర్వులు మేరకు ఈ కేసులో రికవరీలో విశేషంగా ప్రత్యేక చొరవ తీసుకొని రికవరీ చేయడంలో ప్రొద్దుటూరు పోలీసు వారిని పై అధికారులు అభినందించడం జరిగింది.

# బదిలీల జాతర!

(మొదటి పేజీ తరువాయి)

అధికారిగా పని చేస్తున్న చంద్రా నాయక్ వైఎస్సార్ జిల్లాకు బదిలీపై వచ్చారు. అదే వ్యవసాయశాఖలో పలువురు ఏడీలు, అధికారులు బదిలీ అయ్యారు. ఇక జిల్లా ఉద్యానశాఖ అధికారిగా.. రవిచంద్ర బాబు నియమితులయ్యారు. ఈయన అన్నమయ్య జిల్లా ఉద్యానశాఖ అధికారిగా పని చేస్తూ కడప జిల్లాకు బదిలీపై వచ్చారు. కడపలో పని చేస్తున్న సుభాషిణి అన్నమయ్య జిల్లా ఉద్యానశాఖ అధికారిగా బదిలీపై వెళ్లారు. వీరి తోపాటు జిల్లాలోని పలువురు మండల ఉద్యానశాఖ అధికారులు పలు మండలాలకు బదిలీ అయ్యారు. కడప డీడీ కార్యాలయంలో ఉద్యానాధికారిగా పనిచేస్తున్న జోతిర్మయి విజయవాడకు, అక్కడ పనిచేస్తున్న జీవన్ కడపకు బదిలీ అయ్యారు. పులివెందులలో పనిచేసే రాఘవేంద్రారెడ్డి వేంపల్లెకు, కడపలో పనిచేసే సింధూరి అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లెకు, వేంపల్లెలో పనిచేసే రెడ్డెయ్య కడపకు బదిలీ అయ్యారు. కాగా..మత్స్యశాఖ ఏడీగా కె.నాగయ్య నియమితులయ్యారు. ఆయన విజయవాడ హెడ్ ఆఫీస్ నుంచి వైఎస్సార్ జిల్లా ఏడీగా కడపకు వచ్చారు. ఇక్కడ ఏడీగా పని చేస్తున్న రెడ్డెయ్యను నంద్యాలకు బదిలీ చేశారు. ఆయన ఇటీవలే ఏడీగా నియమితులయ్యారు. అదేవిధంగా మార్కెటింగ్ శాఖ డీడీగా లావణ్య బదిలీపై వచ్చారు. కడప మార్కెటింగ్ శాఖ డీడీగా పని చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డిని కడప మార్కెట్ యార్డు సెక్రటరీగా నియమించారు. ఇక..జిల్లా సహకారశాఖ అధికారిగా వెంకటసుబ్బయ్య నియమితులయ్యారు. ఈయన నంద్యాల జిల్లా నుంచి బదిలీపై కడపకు వచ్చారు. అలాగే ప్రొద్దుటూరులోని జిల్లా సహకార శిక్షణా కేంద్రం అధ్యాపకుడిగా ఎన్టీఆర్ జిల్లాలో పని చేసే శ్రీనివాసులరెడ్డి నియమితులయ్యారు. ఇలా వ్యవసాయ అనుబంధ శాఖల ఉన్నతాధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. అదేవిధంగా అగ్నిమాపకశాఖ జిల్లా సహాయ అధికారిగా యోగేశ్వరరెడ్డి నియమితులయ్యారు. ఇక్కడ పని చేస్తున్న బసిరెడ్డిని ప్రొద్దుటూరుకు బదిలీ చేశారు. నంద్యాలలో పని చేస్తున్న యోగేశ్వరరెడ్డిని కడపకు వచ్చారు. సాధారణ బదిలీల్లో భాగంగానే వైఎస్సాఆర్ కడప జిల్లా ఆర్టీసీలో 39 మంది ఉద్యోగులను బదిలీ చేసినట్లు తెలుస్తోంది. వారిలో ఏడీసీలు, మెకానిక్లు, డ్రైవర్లు, కండక్టర్లు ఉన్నారు. బదిలీ అయిన వారందరూ కేటాయించిన స్థానాల్లో రిపోర్ట్ చేయాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. దీంతో చాలా మంది బుధవారమే ఆయా డిపోల్లో రిపోర్టు చేసినట్లు సమాచారం.

**పలువురు తహసీల్దార్ల బదిలీలు..**

జిల్లాలోని పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. మొదటి జాబితాలో కేవలం నలుగురినే బదిలీ చేశారు. ఇందులో ఒంటిమిట్టలో పనిచేస్తున్న తహసీల్దారు రమణమ్మను ఖాజీపేటకు, అక్కడ పనిచేస్తున్న మహబూబ్ బాషాను జమ్మలమడుగు కేఆర్‌ఆర్సీ తహసీల్దారుగా నియమించారు. కడప కలెక్టరేట్లో పనిచేస్తున్న జీవన్ చంద్రశేఖర్‌ను ముద్దనూరుకు బదిలీ చేస్తూ కలెక్టరేట్లోనే డీసెక్షన్‌కు డిప్యూటేషన్‌పై నియమించారు. కడప కలెక్టరేట్లో స్పెషల్ డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్న కార్తీక్‌ను బ్రహ్మంగారిమఠం తహసీల్దారుగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న దామోదర్ రెడ్డిని ఒంటిమిట్ట తహసీల్దారుగా పంపారు. మరికొంత మంది బదిలీలు జరిగే అవకాశముందని రెవెన్యూ ఉద్యోగుల సమాచారం. ప్రస్తుతం అన్ని శాఖల్లో జరుగుతున్న బదిలీలన్ని జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్లలోని ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఉమ్మడి జిల్లాలు, జోన్‌లు, మల్టీ జోన్‌లను మాత్రమే యూనిట్‌గా పరిగణించినట్లు తెలుస్తోంది.

# అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల విద్యా దోపిడీ విద్యా మాఫియా అక్షరాలపై లక్షల వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో అను మతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థ లను సీజ్ చేయాలనీ అఖిల భారత విద్యార్థి సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏఐఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు దండుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడు తున్నారని మండిపడ్డా రు,నిబంధ నలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడుపు తున్నారని మండిపడ్డారు, శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలలో విద్యార్థులకు రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని లక్షల రూపా యలు ఫీజులు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలో సీబీఎస్ఈ పర్మిషన్ లేకపో యినా సీబీఎస్సీ అని ఏర్పాటు చేసుకొని ఇక్కడున్నటువంటి విద్యార్థుల స్కూల్లకికి తీసుకొని వెళ్లి పరీక్షలు రాపిస్తున్నారని పేర్కొన్నా రు. శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థలు చేస్తున్నటువంటి విద్యా దోపిడీ మాఫియా జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిసినా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్నారని పేర్కొన్నారు. పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడ దని నిబంధన ఉన్నప్పటికీ తల్లిదం డ్రులకు మాయమాటలు చెప్పి వేల రూపాయలు దండుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మేము విద్యార్థులకు ప్రతి శనివారం సెలవు ప్రకటించాలి నో బ్యాక్ డే ఉండా లి ,క్రీడలు ఆడించాలని పత్రికా ప్రకటన ఇస్తున్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతూ విద్యార్థులను క్రీడల వైపు చూడకుండా వారిని యంత్రాల్లాగా తయారు చేసే విధంగా శ్రీ చైతన్య , నారాయణ విద్యాసంస్థల యాజ మాన్యాలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య, నారాయణ విద్యా సమస్యలు చేస్తున్న దోపిడీని అడ్డుకట్టు వేయకపోతే సోమవారం నుంచి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపు ఇవ్వడం జరుగుతుంది. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే డిఈఓ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# భక్తులతో అలలారిన పుష్ప"గిరి" ప్రదక్షణ

## క్షేత్ర అభివృద్ధికి కృషి చేస్తా సట్టిభారవి

వల్లూరు, మేజర్‌న్యూస్ : రెండవ దక్షిణ కాశీగా పేరుగాంచిన పుష్పగిరి పుణ్యక్షేత్రంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు, భక్తుల భక్తిపార్వశంతో 11 కిలోమీటర్ల మేర ఉన్న గిరి ప్రదక్షణను పూర్తి చేసుకున్నారు, ఇక్కడ కొలువై ఉన్న కామాక్షి సమేత వైద్యనాధేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, గిరి ప్రదక్షణ ప్రారంభంలో భక్తులు పూజలు నిర్వహించిన తర్వాత ప్రదక్షిణ ప్రారంభమైంది శ్రీ పుష్పగిరి తీర్థ క్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సట్టి భారవి ఆధ్వర్యంలో పౌర్ణమి గిరిప్రదక్షిణకు అన్ని ఏర్పాట్లు చేశారు, ఇక్కడికి వచ్చిన భక్తులకు దాతల సహకారంతో అల్పాహారం మజ్జిగ తాగునీరును అందించారు, క్షేత్ర అభివృద్ధికి తమ సమితి నిర్వహకులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశామన్నారు, పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ అభినోవదాండ విద్యా శంకర భారతి స్వామి వారి ఆశీస్సులతో గిరిప్రదక్షిణ పునః ప్రారంభమై గిరి ప్రదక్షణ నేటికీ 28 ప్రదక్షిణలు పూర్తి కాపడ్డాయని తెలిపారు, ఇప్పటికీ 1000 గ్రామాలకు పైబడి పుష్పగిరి ప్రదక్షణ ఆవశ్యకతపై ప్రచారం



నిర్వహించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో సునీల్ కొమ్ములూరు సుబ్బారెడ్డి అంజి వరప్రసాద్ బీచువారిపల్లి ఈశ్వర్ రెడ్డి నవనీశ్వర్ రెడ్డి యువ రచయిత శ్రీనివాసులు నివేద్ శ్రీ జగన్మాత మారెమ్మ దేవాలయం నిర్వాకులు భాస్కర వనజ కొండారెడ్డి కోర్టు సూపర్ డెంట్ రత్నం సుదర్శన్ రామయ్య చిట్స్ అధినేత రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

### లెప్రసీ రోగులకు ఉచిత పాదరక్షల పంపిణీ



పెండ్లిమర్రి మేజర్ న్యూస్.నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా అడిషనల్ వైద్యాధికారి (టీబీ మరియు లెప్రసీ)డాక్టర్ రవిబాబు తనిఖీ చేశారు. టిబీ, లెప్రసీ పలురికార్డ్స్ తనిఖీ చేసి తగిన సూచనలు ఇచ్చారు. లేప్రోసీ పేషెంట్స్‌కు ఎమ్‌సిఆర్ ఉచిత పాద రక్షలు పంపిణి చేశారు... ప్రతి ఆరునెలలకు ఒకసారి పంపిణి చేయుదుమని జాగ్రత్తగా వాడు కోవాలని పేషెంట్స్‌కు తెలియ పరిచారు ఈ కార్యక్రమం డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డిగారు ఫిజియో తెరపిస్ట్ విక్టర్ మనోహర్ ఎమ్‌పిహెచ్ఓ రామ ప్రతాప్ ఎమ్‌పిహెచ్ఎస్ రవీంద్రనాథ్ ఆశాలు సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

## అనాధవృద్ధులకు అన్నదానం



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ అన్నారు. బుధవారం ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి జన్మదిన వేడుకలను అనాధ వృద్దుల మధ్య నిర్వహించారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంత్యో దయే స్ఫూర్తిగా నమ్మిన సిద్ధాంతం కోసం గత 37 ఏళ్ల నుంచి బిజెపిలో కొనసాగుతున్న వంగల శశిభూషణ్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలి పారు. ఆయన జన్మదిన వేడుకలను అనాధ వృద్దుల మధ్య జరపడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మిరెడ్డి, సుష్మా, మహే శ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నవీన్, రంగారెడ్డి, రవి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గీతా మందిరంలో భాగవత అధ్యాయనం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీనివాస థియేటర్ వద్ద గల గీత మందిరంలో బుధవారం భాగవత అధ్యయన కార్యక్రమాలను భాగవత పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జేష్ఠ మాసం పౌర్ణమి సందర్భంగా పులివెందులలో గీతా మందిరము నందు భగవద్గీత 13వ అధ్యాయం క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగం ప్రవచించడం జరిగినది. ఈ భాగవత కార్యక్రమాలను నార్పల బయన్న, నారా యణప్ప భగవత పండితుల నేతృత్వంలో ఘనంగా నిర్వహించగా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో గీతా మందిరం కమిటీ సభ్యులు అధ్యక్షులు తెరా పుల్లారెడ్డి కార్యదర్శి చిన్న ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది

## కమలాపురం ఐసీడీస్ సీడీపీవోగా శ్రీలత

కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం రూరల్ ఐసి డిఎస్‌సీడీపీవోగా శ్రీలత బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించా రు. ఇక్కడ సీడీపీవోగా ఉన్న సంజామణి ఇటీవల పదవీ విరమణ పొంద డం తెలిసిందే. ఆమె స్థానంలో పులివెందుల్లో సీడీపీవోగా ఉన్న శ్రీలత బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సమయపాలన పాటించడంతో పాటు చిన్నారులు, లబ్దిదారు లకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం అందేలా కృషి చేసి అందరినీ ఆరోగ్యంగా ఉండేట్లు సలహాలు, సూచనలు చేస్తామని పేర్కొన్నారు.



# దివ్యాంగులకు గృహోపకరణాల పంపిణీ

### దివంగత వైయస్ మైఖేల్ సత్యానందరెడ్డి చిరస్మరణీయుడు

### విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఫిలిప్





పులివెందుల మేజర్ న్యూస్ అంధబంధు డాక్టర్ వైఎస్. పురుషోత్తమరెడ్డి ఆశయాలను పునికిపుచ్చుకొని, సహృదయత, సేవా తత్ప రతలతో అందరి ఆదరాభిమానాలను చూరగొన్న మహనీయుడు, ఆయన చిన్నకుమారుడు వైయస్ మైఖేల్ సత్యానందరెడ్డి చిన్నవయసు లోనే మరణించినప్పటికీ, ఆయన మధురజ్ఞాపకాలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని, పురుషోత్తమరెడ్డి కుటుంబ సభ్యులు మైకేల్ స్మారకార్థం అవయవాలులేని దివ్యాంగులకు సేవాకార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఫిలిప్ పేర్కొన్నారు. దివంగత డాక్టర్ వైయస్ పురుషోత్తమరెడ్డి కుమారుడు మైకేల్ సత్యానందరెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని పురు షోత్తమరెడ్డి పెద్ద కుమారుడు డా" వైయస్ సత్యానంద రెడ్డి ఆధ్వర్యం లో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో ఫిలిప్, బ్రదర్ రఘుకర్ తదితరుల చేతుల మీదుగా 30 మంది దివ్యాంగులకు గృహోపక రణాలు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు అందజేశారు. వికలాంగులకు మైఖేల్ జ్ఞాపకార్థం సేవాకార్యక్రమం చేపట్టి, చేయూతనందించిన కడప డాక్టర్ సత్యానందరెడ్డి, ఫిలిప్, బ్రదర్ రఘుకర్ తదితరులకు ఏపీ. దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా"ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ రఘుకర్, వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, వాల్మీకి సంఘం నాయకులు అంబక పల్లె బాలుడు, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం




కలసపాడు, మేజర్‌న్యూస్ జన సేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాజకీయ కార్యదర్శి శాసన మం డలి సభ్యులు ప్రభుత్వం పిడుగు హరిప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా బద్వేల్ జనసేన పార్టీ నాయకులు భవనాసి ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గంలో కలస పాడు మండలం పద్మావతి ఓల్డ్ ఏజ్ హెూం నందు అన్నదాన కార్యక్రమం చేసి కేక్ కట్ చేసి పుట్టినరోజులు వేడుకలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో బద్వేల్ జన సేన పార్టీ నాయకులు గురు ప్రసాద్ తిమ్మి శెట్టి నవీన్ కంటే పెద్దయ్య సాయికుమార్ పవన్ కళ్యాణ్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొని ఆనంద భాష్పాలు తెలియజేశారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని ఆ భగవంతుని దీవెనలు నిండు నూరేళ్లు ఉండేలాగున ఆయురారో గ్యాలతో ఇంకా ముందుకు నడవాలని వారి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశామని తెలియజేశారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

### యోగ గురూజీ వెంకటరామిరెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ ప్రతి మనిషి యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చు నని అంతేకాకుండా శారీరక మానసిక ఒత్తిడిని తట్టుకోగలిగే శక్తిని యోగ ద్వారా పొందవచ్చునని యోగ గురుజి వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు కార్యక్రమాల్లో భాగంగా బుధవారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా గురువారం పులి వెందుల మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాల యం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమంలో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మనిషి మనుగడకు యోగా అవసరం అని పలు యోగా ఆసనాలు వేయిం చడమైనది. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన సమాధాన రాగ్ని దేవాలయ, గృహ, వార్షికోత్సవ వేడుకలు



కలసపాడు మేజర్ న్యూస్ కడప మేత్రాసనంలోని కలసపాడు విచారణలో ఉన్న హృ దయ పేట గ్రామంలో సమాధాన రాగ్ని దేవాలయ వార్షికోత్సవ వేడుకలను విచారణ గురు వులు కొత్తపల్లి మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు దివ్య సత్ప్రసాద ఊరేగింపు గ్రామ పుర వీదుల గుండా ప్రతి ఇంటిని దర్శించి అనంతరం స్వస్థత ప్రార్ధనలు, దివ్యబలి పూజ నిర్వహించారు. అనంతరం ఫాదర్ సామ్యూల్ సమ్మర్ క్యాంప్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో ఉన్న హృద యపేట గ్రామ విద్యార్థులకు లలిత కళాభి రామ పింఛం ప్రెసిడెంట్ గొల్లపల్లి జయన్న పంపించిన మెమెంటోల్లను, లలిత కళాభిరామ పించం జనరల్ సెక్రెటరీ, లలిత జానపద చెక్కభజన హంస అవార్డు గ్రహీత ఎస్. భజన పుల్లయ్య చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో హృదయ పేట గ్రామపెద్దలు, కమిటీ మెంబర్లు, మహిళలు, విశ్వాసులు, యువకులు, పాల్గొన్నారు.

# మట్టి పాత్రలలో ఆహారం చేసుకుంటే ఆరోగ్యంగా వుంటారు

## మట్టి పాత్రలో వంటలు చేస్తే చాలా రుచికరంగా ఉంటాయి





దువ్వూరు, మేజర్‌న్యూస్ : మట్టి పాత్రలో ఇంత టెక్నాలజీ షుగర్‌కు విరుగుడా? మట్టి పాత్రలో అంత టెక్నాలజీ ఉందా! షుగర్ కు దీనికి లింకేమిటి నమ్మలేని నిజమిది! మట్టి పాత్రలో ఎప్పుడో మన అమ్మమ్మలు ఇంకా చెప్పాలంటే వాళ్ల అమ్మలు కాలంలో వంటచేశావారంట అని చెప్పుకొనే రోజులు వచ్చేశాయి. మట్టి పాత్రలో వండుకోవలసిన కర్మ మాకేమిటి అంటున్నారు. అయితే అదంతా మట్టి పాత్రలు గొప్ప తనం తెలియకే? నాన్ స్టిక్ స్టైయన్ లెస్ స్టీలు అల్యూమినియం పాత్రలు వాడటం ద్వారా ఆరోగ్య సమస్యలు తప్పవు..ఇంక కొంతమంది పెద్దలు మట్టి పాత్రలు ద్వారా ఆహారాన్ని తీసుకోవటం ద్వారా ఆరోగ్యంగా ఉంటున్నారని ఆరోగ్య నిపుణులు చెపుతున్నారు!కాబట్టి మనం మట్టి పాత్రలు ద్వారా వంటచేయటం ఎంతో మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. నిజానికి మట్టి పాత్రలో వంటచేస్తే చాలా రుచిగా ఉంటుంది. ఎక్కవ కాలం చెడిపోకుండా నిలువ వుంటాయి. కావాలంటే మీ అమ్మమ్మనో నాయనమ్మనో అడగండి. అసలు మట్టి పాత్రలో ఏముందో చూద్దాం మన ఆరోగ్యానికి కావలసి18 రకాల ""మైక్రో న్యూక్లియన్స్"" ఈ మట్టిలో వున్నాయి. మట్టి పాత్రలో ఆహారాన్ని వండటం వలన వచ్చిన రిపోర్టు ఏమిటంటే ఈపధార్ధములో ఒక్క మైక్రో న్యూట్రియన్స్ కూడా తగ్గలేదు. మామూలు పాత్రలో వండిన పదార్థాలలో 7%,13% మాత్రమే మైక్రో న్యూట్రియన్స్ వున్నాయి. మట్టి పాత్రలో మాత్రము 100%మైక్రో న్యూట్రియన్స్ వున్నాయి. ఈ పదార్థాలకి రుచి కూడా అద్భుతంగా వుంటుంది. అలాగే మట్టి పాత్రలను తయారు చేసే బురద మట్టిని సిరామిక్ అంటారు. ఈ సిరామిక్ కు వేడి తగలగానే ఇన్ఫ్రారెడ్ కంటికి కనిపించని కిరణాలు అంటే ఇన్విజబుల్ రేస్ ఉత్పత్తి అవుతాయి. ఈ కిరణాలు వెదజల్లిన ప్రాంతమంతా పూర్తిగా శుద్ధి చేయబడుతుంది. మీకు గుర్తుండే వుంటుంది ఎవరైనా పిల్లలు బలహీనంగా తక్కువ బరువుతో పుట్టిన పుట్టుకతోనే పసిరికలు లేక ఏదైనా అనారోగ్యంతో పుడితే ఇంక్యుబేటర్ అనే పరికరంలో కొన్ని గంటలు పాటు వుంచుతారు. ఆ పరికరంలో వుండేలైట్ లైట్ ద్వారా ఇన్ఫ్రారెడ్ కిరణాలు ద్వారా ప్రసరింపచేసి పుట్టిన పిల్లల శరీరాన్ని పూర్తిగా శుద్ధి చేస్తారు..కేవలం కొద్ది గంటల్లో నే పాపకు పూర్తి స్థాయి ఆరోగ్యాన్నిచ్చే శక్తి ఈకిరణాలకే వుంది. కాబట్టి మట్టి పాత్రలకి అంత శక్తి టెక్నాలజీ వుందన్నమాట. జీవితాంతం మనకు కావాల్సిన న్యూట్రియన్స్ అందుతుంటే మన పనులు మనమే చేసుకుంటూ ఎవరిమీద ఆదారపడకుండా జీవించగలం. ఇది కూడా మట్టి పాత్రలో వంటచేసి తినడం ద్వారా నే.. చక్కెర వ్యాధి వున్న వారికి ఈ మట్టి పాత్రలు ద్వారా వండిపెడితే కొన్ని నెలలు లోపే డయాబిటీస్ నుండి విముక్తులను చేయండి ఆనందంగా జీవంచనీయండి.

## ఈ పండు తింటే మాంసం అవసరమే ఉండదు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** మన ఆహారం, జీవనశైలి సరిగ్గా ఉన్నప్పుడే ఆరోగ్యం బాగుంటుంది. అందుకే, మన శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు, కూరగాయలతోపాటు మాంసాహారాన్ని తీసుకోవాలి. మాంసాహారాన్ని తినడానికి ఇష్టపడని వారు దానికి సమానమైన ఆహారాన్ని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, ఎలక్ట్రోలైట్లు, ఐరన్, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది ఇతర పండ్ల కంటే ఎక్కువ పోషకాలను కలిగి ఉంటుంది. జాక్‌ఫ్రూట్‌లో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. దీంతో డయాబెటిస్ వంటి వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే, పనస పండులో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పనస పండు సహాయపడుతుంది. దీనిలో పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. పనసపండుని మితంగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఈ పండు అధిక రక్తపోటును నియంత్రించడమే కాకుండా గుండె సంబంధిత ఇతర ఆరోగ్య సమస్యలనూ నివారిస్తుంది, ఈ పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థకు సంబంధిం చిన సమస్యలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

# మహిళా గెటప్‌తో మెప్పిస్తూ

- ◆చింతామణి నాటకంలో నారీ వేషములో రాణిస్తున్న రామచంద్ర రెడ్డి
- ◆స్టేజి ఎక్కితే హాస్యపు జల్లులే - చింతామణి నాటకంలోనే వెయ్యికి పైగా ప్రదర్శనలు
- ◆సుమారు 3500 కు పైగా నాటకాలు
- ◆ఎన్నో అవార్డులు, పురస్కారాలు కైవసం చేసుకున్న ఆర్టీపీపీ ఉద్యోగి రామచంద్రారెడ్డి








**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** చింతామణి నాటకం తెలుగు నాట ప్రసిద్ధి చెందిన ఒక సాంఘిక నాటకం. ఇది ప్రధమాంధ్ర ప్రకారణంగా గుర్తింపు తెచ్చుకుంది. 20వ శతాబ్దం మూడో దశకములోని సామాజిక సమస్యల ఆధారంగా అప్పటి కవి కాలకూరి నారాయణరావు రచించారు. ఈ నాటక ప్రదర్శనలో ప్రేక్షకులందరికీ దృష్టి స్త్రీ పాత్ర పైనే ఉంటుంది. నిమ్మకాయల రవిచంద్ర రెడ్డి చింతామణి నాటకంలో తల్లి పాత్రలో అద్భుత నాట చతుర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. పంచలంచలుగా ఎదిగి ప్రస్తుతం సినిమా రంగాల్లో కూడా రాణిస్తూ ఉన్నారు. ఆయన ఎర్రగుంట్ల మండలం పరిధిలోని రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్టులో ఉద్యోగిగా పని చేస్తూ ఉన్నారు . ఈయన స్వగ్రామం కమలాపురం మండలంలోని శ్రీ రాజుపాలెం గ్రామం, లక్ష్మీరెడ్డి , సరస్వతిల కుమారుడు నిమ్మకాయ రవిచంద్రరెడ్డి, చిన్నతనం నుండి నాటకాలు అంటే ఇతనికి ఎంతో ఆసక్తి.

### చిన్న తనంనుంచే నాటకాలపై మక్కువ...

రామచంద్రారెడ్డి చిన్నప్పుడు మొట్ట మొదటిసారిగా సిద్దయ్య గురువుగారి ప్రోత్సాహంతో జీరో లైన హీరోలు నాటకాన్ని ఆరో తరగతిలో ప్రదర్శించాడు. సి.రాజుపాలెం గ్రామంలో, 9వ తరగతిలో స్కూల్ వార్షికోత్సవ సందర్భంగా పాయసం పల్లి గ్రామంలో ప్రెసిడెంట్ పెంటయ్య నాటకంలో పాత్ర పోషించాను. సీనియర్ సిటిజను, నమో వెంకటేశ, ఖడ్గ సృష్టి, చల్ మోహనరంగా, నీ భద్రత నీ చేతుల్లో, భద్రత పాటించు పదిలముగా జీవించు సాంఘిక నాటకాలు ప్రదర్శించారు, సత్య హరిచంద్ర నాటకంలో కేశవ మద్దతు సత్య కీర్తి పాత్రలు పోషించాను. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాటకం నుండి నరసింహారెడ్డి ఏకపాత్ర చాలాసార్లు ప్రదర్శించాడు. కలియుగ దానకర్ణ బుడ్డా వెంగల్రెడ్డి నాటకం నుండి పెద్ది శర్మ పాత్ర ఏకపాత్ర ప్రదర్శించాను.

### చింతామణి నాటకంలోనే 1000 పైగా ప్రదర్శనలు..

చింతామణి నాటకంతో అన్ని నాటకాలు కలిసి దాదాపు 1000 ప్రదర్శనలు ఇచ్చారు. ఈ రోజు తెలుగు నాటక రంగంలో ఒక మంచి స్థానంలో ఉండడానికి శ్రీమతి నిమ్మకాయల సుజాత ప్రోత్సాహము మరువలేనిదని అన్నారు. నా నాటక రంగ ప్రయాణంలో ప్రోత్సహించే నా వారిలో ముఖ్యులు వడ్ల ఈశ్వర చారి గారు, పీసీ కేశవులు, సుబ్బిశెట్టి పాత్రధారులు అయినటువంటి పులిపాటి రామకృష్ణ దాదాపు 3500 పైగా నాటకాలు ప్రదర్శించారు, శ్రీ సుంకేసుల రోసి రెడ్డి వీరు కూడా 3500 పైగానాటకాలు ప్రదర్శించారు, బేతంచెర్ల వెంకటేశ్వరరావు చౌదరి గ శ్రీ విద్యుత్ కళాపరిషత్ ఆర్టిపిపి బృందం వారు. నాకు చింతామణి నాటకం లో శ్రీహరి పాత్ర నేర్పించిన గురువులు శ్రీహరి పాత్రధారి వెలుగోడు వడ్ల సాయి కృష్ణమాచారి . నాకు చిన్నతనంలో నాటకాల మీద మక్కువ కల్పించిన గురువర్యులు శ్రీ సిద్ధయ్య గారు వీరి యొక్క ప్రోత్సాహంతో నేను జీరో లైన హీరోలు నాటకంలో ఆరో తరగతిలో నా స్వగ్రామము సి. రాజుపాలెం గ్రామంలో మొదటి ప్రదర్శన చేసినాను. మేము దాదాపు 6 సంవత్సరాల నుండి చింతామణి నాటకం నాటకంలో సుబ్బిశెట్టి పేరు మార్చి పూలరంగడు అనే పేరుతో నాటకాన్ని ప్రదర్శిస్తున్నాము. కుల రహితము నవరసభరితము సందేశాత్మకంగా ఈ నాటక ప్రదర్శన జరుపుతున్నాము. ఐపీ పెట్టిన వానికైనా అప్పు పుడుతుందేమో,కానీ మా ఇంటికి వచ్చిన వానికి అప్పు పుట్టదు, ఎందుకంటే ఐపీ పెట్టిన వారికి ఎంతో ఎంతో బ్యాంకు బ్యాలెన్స్ ఉంటుంది, మన ఇంటికి వచ్చినోడికి పుట్టగోశతప్ప ఏమీ ఉండదు, ఇటువంటి మంచి మంచి డైలాగులతో ఈ నాటకం సాగుతుంది. సినిమా రంగంలో కూడా పోట్ల గిత్త , చింతామణి, గంధం మేఘనాపురం సినిమాలలో కూడా అనేక పాత్రలను రామచంద్రారెడ్డి చేశారు. ప్రజల అదర అభిమానులు పొందుతూ ఒక పక్క ఆర్టీపీపీలో ఉద్యోగం చేసుకుంటూ ప్రజలను మెప్పించడానికి నాటక సినిమా రంగాలలో రామచంద్రారెడ్డి రాణిస్తున్నాడు.



# వైయస్ షర్మిల రెడ్డి కడప జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

విజయజ్యోతి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టే చర్యలలో భాగంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి జూన్ నెల 12వ తేదీ కడప పర్యటన చేపట్టారని విజయజ్యోతి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఈ పర్యటనలో జిల్లాలోని సమస్యలు తెలుసుకుని జిల్లా కాంగ్రెస్ బలోపేతానికి కార్యాచరణ రూపొందించి రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీ పునర్వైభవానికి కృషి చేస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అహ్మదాబాద్ తీర్మానంలో పొందుపరిచిన పలు అంశాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయనున్నారు. కడప నగరంలోని ఐఎంఏ. హాలు నందు గురువారం మధ్యాహ్నం 3 నుండి 5 వరకు జరుగు సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్, డిపార్ట్మెంట్స్, సెల్స్, జిల్లా నగర కాంగ్రెస్ కమిటీ నాయకులు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.

# రోహిణి కార్త్య ముగిసి మృగశిర కార్తె వచ్చేసింది

పులివెందుల మేజర్ న్యూస్ రోహిణి కార్తె ముగియడంతో మృగశిర కార్తె వచ్చేసింది. సోమవారం నుంచి ఈ కార్తె ప్రారంభం కానుంది. సూర్యుడు ఒక్కొక్క నక్షత్రం సమీపంలో 14 రోజుల పాటు ఉంటాడు. సూర్యుడు ఏ నక్షత్రానికి సమీపంలో ఉంటే ఆ కాలానికి ఆ నక్షత్రం పేరు పెట్టారు. ఆ కాలాన్నే కార్తె అంటారు. ఈ కార్తెలు సౌర మానం ప్రకారం లెక్కించడం వలన గ్రెగేరియన్ క్యాలెండరు ప్రకారం కార్తెలు ఏటా ఒకే తేదీల్లో వస్తాయి. అశ్వినితో ప్రారంభమై రేవతితో ముగిసే కార్తెలు ఇరవై ఏడు నక్షత్రాల పేర్లతో ఉన్నాయి. అవి 1 అశ్వని, 2 భరణి, 3 కృత్తిక, 4 రోహిణి 5 మృగశిర 6 ఆరుద్ర 7 పునర్వసు 8 పుష్యమి 9 ఆశ్లేష 10 మఖ 11 పుబ్బ 12 ఉత్తర 13 హస్త 14 చిత్త 15 స్వాతి 16 విశాఖ 17 అనూరాధ 18 జ్యేష్ఠ 19 మూల 20 పూర్వాషాఢ 21 ఉత్తరాషాఢ 22 శ్రవణం 23 ధనిష్ట 24 శతభిషం 25 పూర్వాభాద్ర 26 ఉత్తరాభాద్ర 27 రేవతి. జూన్ 8న సూర్యుడు మృగశిర నక్షత్రానికి సమీపంలో ఉండడం వలన ఆ రోజు నుండి మృగశిర కార్తె ప్రారంభం అవుతుంది. ఇప్పటి వరకు ఎండల వల్ల అల్లాడిపోయిన సమస్త జీవరాశికి మృగశిర కార్తెతో ఊరట కలుగుతుంది. మృగశిర కార్తెను వర్షారంభానికి సూచనగా భావిస్తారు. ఈ కార్తెలోనే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. అందువలన వాతావరణం చల్లబడుతుంది. ఖరీఫ్ సీజన్ ఆరంభమవుతుంది. మృగశిర కార్తెను రైతులు ఏరువాక సాగే కాలం అని కూడా అంటారు. ఈ కాలంలో తొలకరి జల్లులు కురవగానే పొలాలు దున్నడం ప్రారంభిస్తారు. మృగశిర కార్తెను చాలా ప్రాంతాల్లో పండుగలా జరుపుకుంటారు. మృగశిరను మృగం, మిరుగు, మిర్గం అనే పేర్లతో పిలుచుకుంటారు. ఈ రోజున ఇంగువ కలిపిన బెల్లం తింటారు. ఇంగువ శరీర ఉష్ణోగ్రతను పెంచి వర్షకాలంలో వచ్చే ఇతర వ్యాధులను నియంత్రిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. మృగశిర నక్షత్ర కూటాన్ని



కొందరు మృగం శిరస్సు అని, మృగం అని, మృగ రూపం ధరించిన ప్రజాపతి అని, యజ్ఞోపవీతాన్ని ధరించిన పురుషుడని భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. మృగశిర నక్షత్రానికి అధిదేవత చంద్రుడు. వేదం మృగశిర వృతశిరం అని అభిప్రాయ పడింది. పురాణగాథ ప్రకారం మృగశిరస్సు కలిగిన మృగవ్యాధుడు అనే వృతాసురుడు వరప్రభావం వలన పశువులను, పంటలను నాశనం చేయడం, ప్రకృతి భీభత్సాలు సృష్టించడం. వర్షాలకు అడు పడటం లాంటివి చేస్తుండేవాడు. అతడు మరణం లేకుండా వరం పొందడంచేత ఇంద్రుడు సముద్ర అలల నుండి వచ్చే నురుగును ఆయుధంగా చేసి చంపేస్తాడు. ఆ విధంగా ఇంద్రుడు వృత్రుని సంహరించి లోకానికి వర్ష దానం చేశాడు. అందుకే ఇంద్రుని వరప్రదాత, వరదేవుడు అని పిలుచుకుంటారు. తూర్పున జ్యేష్ట ఉదయించగానే పడమర మృగశిర అస్తమిస్తుంది. అంటే అప్పుడు సూర్యుడు మృగశిరతో కూడి ఉంటాడు. అదే మృగశిర కార్తె ప్రవేశం. మృగశిర ప్రవేశంతో వర్షాలు ఆరంభమై గ్రీష్మతాపం తగ్గి వాతావరణం చల్లబడుతుంది.

# సిపిఐ నియోజకవర్గ జనరల్ బాడి సమావేశం



మైదుకూరు మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మైదుకూరు జిల్లా పరిషత్తు స్కూల్ నందు మైదుకూరు నియోజకవర్గ జనరల్ బాడి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, కార్యదర్శివర్గ సభ్యులు, మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నాగసుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సమాధర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాలకు,అండగా నిలబడి నూరు సంవత్సరాల చరిత్ర గల పార్టీ ఏదైనా ఉందా అంటే అది కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)పార్టీనే అని తెలియచేశారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారు కానీ ప్రజల అవసరాలను తీర్చే నాయకులే లేరన్నారు. కడపజిల్లాకు ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా, లక్ష ఇరవై వేల మంది నిరుద్యోగులకు జీవన భృతి కలుగుతుందని అలాంటిది పాలక ప్రభుత్వాలు మన జిల్లాపై సవితిప్రేమ చూపిస్తు, నిరుద్యోగులతో, యువత తనమునలకై తల్లడిల్లి పోతుంటే వ్యర్థమైన పతకాలపేరుతో పేదలకు ఆశచూపించి సర్వనాశనం చేస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే కాలం అతి తొందరలో ఉందని, గతప్రభుత్వంలో పేదలకు ఇంటి స్థలం కేటాయిస్తున్నాం అని చెప్పి వంకలు, స్మశానాల దగ్గర ఒక సెంటు భూమిని చూపించి, వందల ఎకరాలను భూకబ్జా చేసిన ఘనత గత నాయకులకు ఉందన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి పేదలకు ఇచ్చిన హామీ ఏదైతేఉందో, అర్హులైన వారికి సాగుభూమి ఒక హెక్టారు, పల్లెల్లో ఇంటి కొరకు, మూడు సెంట్లు,పట్టణాల్లో రెండు సెంట్లు, కేటాయించి ఇవ్వాలని, తెలియజేశారు. మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలు బద్వేలు పట్టణములో, జులై 22,23,24 తేదీలలో మూడు రోజుల పాటు జరుగుతున్న సందర్భంగా మైదు కూరు నియోజక వర్గం నుండి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు సాగుభూమి, ఇంటి స్థలం కోసం భూపోరాటానికి సిద్ధం కావాలన్నారు తెలియచేశారు, కార్యక్రమానికి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ భాస్కర్, జిల్లా అధ్యక్షులు పి. ప్రభాకర్, మైదు కూరు ఏరి యా సహాయక కార్యదర్శి ఏవి. శివరామ్, బి.మఠం మండల కార్యదర్శి హృదయనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు, శ్రీనివాసులు, వృవ సాయ కార్మిక సంఘంజిల్లా కార్యవర్గ సభ్యులు, షావల్లి, భావన నిర్మాణ సంఘం నాయకులు పిరయ్య, సుబ్బారాయుడు, జయరాజు, ఏరియా కార్య దర్శి బాలాజీ, మహిళ సమైక్య నాయకురాళ్లు రమనమ్మ, విజయమ్మ, రిజ్వాన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా

## కార్యకర్తగానే కొనసాగుతా!

వేంపల్లె మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్ష పదవికి పి. రామగంగిరెడ్డి బుధవారం రాజీనామా చేశారు. ఆ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవికి తన రాజీనామా పత్రాన్ని పంపినట్లు వెల్లడించారు. 2023 ఏడాది జూన్ 17న నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి తనకు ఈ పదవి బాధ్యతలు అప్పగించారన్నారు. ఇప్పటి వరకు ఆ పదవి పై కొనసాగినందుకు ప్రతి టిడిపి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక సామాన్య కార్యకర్తగా కొనసాగుతానని, పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తామన్నారు. తన పదవి రాజీనామాని ఆమోదించాలని కోరారు.

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు ఎమ్మెల్యే సుధా పరామర్శ

## మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆదేశించిన ఎమ్మెల్యే



బద్వేల్ మేజర్ న్యూస్.. కడప పట్టణంలో పని నిమిత్తమై రెండు రోజులు క్రితం అట్లూరు మండలం లింగాలకుంట వద్ద కారు బైక్ను ఢీ కొట్టిన సంఘటన లో పోరుమామిళ్ల మండలం గానుగపెంట కు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు రామ్మోహన్ రమణయ్య తీవ్ర గాయాలు అయి న పాఠకులకు ప్రమాదం జరిగిన వెంటనే చత్రగాత్రులనుకడప లోని జగదీష్ న్యూరో ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే డాక్టర్.దాసరి సుధ ఆసుపత్రికి వెళ్ళి ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ను ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు భరోసా ఇస్తూ ఆరోగ్యపరంగా ఏవైనా అవసరం వస్తే వెంటనే ఫోన్ ద్వారా సంప్రదించాలని వారికి తెలిపారు. పరామర్శించిన వారిలో సొసైటీ అధ్యక్షుడు వెంగళ్ రెడ్డి,సర్పంచ్ వీరభద్రుడు,నాయకులు కృష్ణా రెడ్డి ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

# చెన్నూరు మండలంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

చెన్నూరు మేజర్ న్యూస్: చెన్నూరు మండలంలోని బయనపల్లి, రామనపల్లి గ్రామాల్లో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా 14వ రోజు పలు కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో భారత నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రత్నాకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలతో రైతుల ప్రత్యక్ష సంభాషణలను వారికి ఖరీఫ్ పంట కాలం ముందు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడానికి 700 జిల్లాలలో రెండువేల కంటే ఎక్కువ శాస్త్రీయ బృందాల భాగస్వామ్యంతో నూతన సాంకేతిక,ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వరిలో మేలైన రకాలు, యాజమాన్య పద్ధతుల గురించి వేరుశనగలో రకాలు పోషక యాజమాన్యం , సూక్ష్మ నీటి ద్వారా సాగులో సాంకేతికత,కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఏ.వీరయ్య మాట్లాడుతూ భూసార పరీక్షల ప్రాముఖ్యత వాటినీ అనుసరించి ఎరువుల యాజమాన్యం, వరిలో పొటాషియం వినియోగం ప్రాముఖ్యత గురించి, కాంప్లెక్స్ ఎరువుల వాడకంపై అవగాహన, పురుగు, తెగుళ్ల యజమాన్యం పై అవగాహన కల్పించడం జరిగింది.డాక్టర్ అంకయ్య రైతులు అధిక రాబడి వచ్చేలా పెట్టుబడి తగ్గించేలా చిన్నపాటి మెలుకువలు,నేల సమతుల్యతను పెంచేలా పచ్చిరొట్ట పైర్లు, సేంద్రియ ఎరువులు,జీవన ఎరువుల గురించి తెలిపారు. ఉద్యాన కళాశాల అనంతరాజు పేట అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ చీనీ,నిమ్మలో మొక్కల ఎంపిక నుండి కాయ కోత దాకా మేలైన యాజమాన్య పద్ధతులను, చిన్నపాటి జాగ్రత్తలను,తమలపాకు,కూరగాయల సాగు గురించి



వివరించారు.పశువిజ్ఞానం శాస్త్రవేత్త డాక్టర్ సురేష్కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశుగ్రాసాల పెంపకం,పోషక యాజమాన్యం, గొర్రెల మేకల పెంపకం గురించి, వ్యాధుల,కోళ్లల్లో వ్యాక్సినేషన్ షెడ్యూల్ గురించి వివరించారు. పశువిభాగానికి సంబంధించిన జాతీయ పథకాల గురించి టీకాల లింగ నిర్ధారిత వీర్య పథకం గురించి రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో డా.కే సాయి మహేశ్వరి, శాస్త్రవేత్త( సేద్య విభాగం) వరి, నువ్వులు వంటి పంటలలో కలుపు యజమాన్య గురించి వివరించారు.మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ రంగంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ,రైతు నమోదు, కిసాన్ డ్రోన్ వంటి పథకాల గురించి వివరిస్తూ వాటికి కావలసిన సాంకేతిక విషయాల గురించి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బయనపల్లి సర్పంచ్ తుంగ చంద్రా యాదవ్,గ్రామీణ వ్యవసాయ అధికారులు సాయి, సునీల్,ఆత్మ బిటిఎం రాంకుమార్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## తల్లి వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం




ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని మెయిన్ బజార్లో ఉన్న శ్రీ బాలాజీ నిరాశ్రయ వసతి గృహంలో బుధవారం వల్లెపు వెంకట సుబ్బమ్మ పదవ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త చిన్న కొండప్ప ఆయన కుమారులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు వృద్ధాశ్రమం నిర్మకురాలు ఎలిజిబెత్ రాణి తెలియజేశారు. తన తల్లి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది వివిధ వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వచ్చారు. మన వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని ఆమె తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కుమారులు శ్రీనివాసులు, చిన్న కొండయ్య, కోడళ్లు లక్ష్మీదేవి నాగమణి, కుమార్తె వెంకటేశ్వరమ్మలతో పాటు మనవళ్లు, మనవరాలు పాల్గొన్నారు

## స్మార్ట్ మీటర్ల బిగింపు తక్షణమే ఆపండి

### ట్రూ ఆఫ్ చార్జీలు, ఇంధనసర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి : సిపిఎం

కడప సిటీ మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. బుధవారం కడప మృత్యుంజయకొండలో స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని స్టిక్కర్లను సిపిఎం నాయకులు ఇళ్లకు అతికించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు బిగించబోమని ఇచ్చిన హామీ అమలుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగల గొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి అధికారంలోకిలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండుసార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ.15,454 కోట్లు మోపారని, ఇది దుర్మార్గమని ఆయన అన్నారు. సెకి ఒప్పం దాన్ని రద్దు చేయడానికి అవసరమైన క్లాజు ఉన్నదని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నా దాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు.



ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధా నాన్ని ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా జిల్లా కమిటీ సభ్యులు బి దస్తగిరి రెడ్డి కే శ్రీనివాసులు రెడ్డి నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి కుమార్ స్వామి రెడ్డి పి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బాబూ! ఏడాది పాలనలో ఏమున్నది గర్వకారణం

### అప్పులు, అబద్ధాలు, అత్యాచారాలు, ఆడంబరాలు తప్పా?



వేంపల్లె మేజర్ న్యూస్: టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతుందని, ఈ కాలంలో ఏమున్నది గర్వకారణం అని విశ్లేషిస్తే అప్పులు, అబద్ధాలు, అత్యాచారాలు, అతిశ యోక్తులు, ఆడంబరాలు కనిపిస్తాయని తెలి పారు. ఈ ఏడాది కాలంలో రూ.1,58,604 కోట్లు అప్పు చేసి ఆల్‌టైమ్ రికార్డు సాధించిం దన్నారు. అబద్ధాలు చెప్పడంలో అగ్రస్థానంలో ఉందని, నిరుద్యోగ భృతి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డ నిధి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు పెన్షన్ ఇస్తామని హామీలు అమలు చేయకుండా అబ ద్ధాలు చెప్పిందన్నారు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీఓ 85 రద్దు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు రద్దు చేయలేదన్నారు. ఏడాది కాలంలో మహిళలు, బాలికలపై 188 అత్యాచారాలు, అత్యాచార హత్యలు జరిగాయన్నారు. సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారుల మీద రూ. 15,480 కోట్లు అదనపు భారం మోపిందన్నారు.

## ప్రొద్దుటూరు వ్యాప్తంగా కోట్ల విలువైన వక్ఫ్ భూములు అన్యాక్రాంతం - పట్టించుకోని అధికారులు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు వ్యాప్తంగా కోట్ల విలువైన వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మైనార్టీ నాయకులు షరీఫ్ ఆరోపించారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు వ్యాప్తంగా కోట్ల విలువైన వక్ఫ్ భూములు ఆక్రమణలు జరిగాయని ఫిర్యాదులు ఇస్తే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధి కోసం పూర్వం రాజులు, నవాబులు, ధనవంతులు తమకున్న సంపదలో కొంత భాగం దానం రూపంలో ఇవ్వడం జరిగిందని, ఈ భూములను 1956 లో సర్వే చేసి 1964 లో గజిట్ లో నమోదు చేసి ఈ భూమి మరియు ఆస్తులను పరిరక్షణ చేయడానికి వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, దీనితోపాటు ఈ వక్ఫ్ భూములు ఆక్రమణలు జరగకుండా పరిరక్షణ చేయ డానికి జీవో 18లో 12 శాఖల ఉన్నత అధికారులకు ప్రత్యేక అధికారాలు ఇవ్వడం జరిగిందని వివరించారు. అయినా ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి వక్ఫ్ భూములలో క్రయ, విక్రయాలు, ఆక్రమణలు చేయడం నేరమని ఎవరైన ఆక్రమణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వక్ఫ్ చట్టం,భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుమ హైకోర్టు తీర్పులు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఉత్తర్వులు చాలా స్పష్టంగా ఆదేశాలు




ఇవ్వడం జరిగిందని, అయినా ఆక్రమణలు జరుగుతూ ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణకు గురి అయిన వక్ఫ్ ఆస్తులను పరిరక్షించి భూములలో కట్టడాలను నిర్మించిన వాటిని కూల్చి ఆక్రమణదారులపై సహకరించిన అధికారులపై కఠినమైన చర్యలు చేపట్టి భవిష్యత్తులో వక్ఫ్ భూములు ఆక్రమణలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రహరీ గోడలను నిర్మించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మైనార్టీ నాయకులు యస్,బాబా ఫకృదీన్, కరి ముల్లా, బాష తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు హెల్మెట్ ధరించాలి : ఎస్ఐ పి. ప్రవీణ్ కుమార్



వేముల మేజర్ న్యూస్: వాహన దారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని వేముల మండలం ఎస్ఐ పి.ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం సాయంకాలం వేముల మండలంలోని స్థానిక కడప పులివెందుల ప్రధాన రహదారి పక్కన వేముల జూనియర్ కళా శాల క్రాస్ వద్ద వేముల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మోటార్ వాహన చట్టలను అతిక్రమించి వహనాలు నడపరాదు అని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించలని తెలి పారు. వాహనాలకు సంబంధిత పత్రాలను డ్రైవింగ్ లైసెన్సులను తనిఖీ చేసి రూల్స్‌కు విరుద్ధంగా ఉన్న వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహన చోదకులకి చలానాలను విధించారు, మైనర్లకు వాహనాలను తల్లి దండ్రులు ఇవ్వవద్దని, చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని, అలాంటి వాటినీ సమర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలి పారు. ద్విచక్రవా హనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించా లని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు తప్పని సరిగా వాహనాలలో ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఎస్ఐతో పాటు సంబంధిత పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఏళ్ల కలను నెరవేర్చిన పుత్తా

**వీరుపనాయన పల్లి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఊరుటూరు గ్రామా నికి చెందిన ఎస్సీ కాలనీ ప్రజల కళ్ళ ల్లో ఆనందం, ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలో స్మశాన వాటిక లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదు ర్కొంటున్న వారికి ఇప్పుడు ఊరట లభించింది, ఊరుటూరు గ్రామంలో స్మశాన వాటిక లేక ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామంలోని ఎస్సి కాలనీ ప్రజలు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి దగ్గరికి ఊరుటూరు గ్రామ వాసులు వెళ్లి గ్రామంలో స్మశాన వాటిక కావాలని అడగగా వెంటనే స్పందిం చిన పుత్తా, కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు విరపనాయనపల్లి తాసిల్దార్ ఊరుటూరు గ్రామ సమీపాన వారికి స్మశాన వాటికను ఏర్పటూ చేశారు, ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సంవత్సరాల ఆకాంక్షను నెర వేర్చిన పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి హృదయపూర్వక కృత జ్ఞతలు అని తెలిపారు..

## మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున బదిలీని పునర్ సమీక్షించాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున బదిలీని పునర్ సమీక్షించాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మస్తాన్ ఒక ప్రకటనలో కోరారు. మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలమైందని, మరి కొంతకాలం ఇక్కడే విధులు నిర్వహించే విధంగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మల్లికార్జున గ్రూప్ వన్ అధికారిగా మున్సిపల్ వ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగిన అధికారి అని పొద్దుటూరు పట్టణంలో ఆయన సేవలు మరింత కాలం కొనసాగిస్తే ప్రభుత్వం యొక్క సేవలు ప్రజలకు మెరుగ్గా అందుతాయని అన్నారు. సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వ కార్యక్రమాల్లో అవగాహన కల్పిస్తూ సచివాలయ ఉద్యోగుల సమస్యలపై తక్షణ పరిష్కారం చేసి ఉద్యోగులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన సేవలు మరువలేనివన్నారు. పట్టణం మీద పూర్తి స్థాయిలో అవగాహన కలిగిన అధికారిగా మరికొంత కాలం ఇక్కడే విధులు నిర్వహించే విధంగా మున్సిపల్ శాఖ మంత్రి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

డియస్సీ
గ్రూప్-1, గ్రూప్-2
జె.ఎల్.,

# జాగ్రఫీ



**వర్షం - నదులు**

- వర్షం ఏర్పడటానికి ప్రధాన కారణం - జలచక్రం
- నీరు పల్లపు ప్రాంతాలలో ప్రవహిస్తూ నదులుగా ఏర్పడి తిరిగి సముద్రంలో కలుస్తుంది. ఈ ప్రక్రియ నిరంతరం జరగడాన్నే జలచక్రం అంటారు.
- భాష్పీభవనం : జల వనరుల నుండి నీరు ఆవిరిగా మారడం.
- ద్రవీభవనం : నీటి ఆవిరి తిరిగి నీరుగా మారటం.
- మేఘాలు : గాలి పై భాగంలో వేలాడుతున్న చిన్న చిన్న నీటి బిందువుల సమూహం.
- అవపాతం : గాలిలో తేమ వివిధ రూపాలలో నేలకు చేరటం.
- ఆర్ద్రత : గాలిలోకి చేరిన నీటి ఆవిరి.
- జెట్ స్ట్రీమ్ : ట్రోపో ఆవరణంలో వీచే వేడి రాశుల వలన అల్పపీడనం ఏర్పడుతుంది.
- ఎన్‌నినో : పసిఫిక్ మహాసముద్రంలో పెరూ తీరంలో అల్పపీడనం ఏర్పడును.
- లానినో : ఎల్‌నినోకు వ్యతిరేకంగా అధిక పీడనం ఏర్పడుతుంది.
- అభిసరణ : అనగా ఆ ప్రాంతానికి బయట నుండి గాలులు వీస్తాయి.
- అపసరం : అనగా ఆ ప్రాంతం నుండి బయటకు గాలులు వీస్తాయి.
- భూమి ఉపరితలంలో 71% పైగా నీరు ఆవరించి ఉన్నది.
- నది సముద్రానికి దగ్గరైనపుడు ఆ సమయంలో తనతో ఇసుకను, ఒండ్రును తీసుకెళ్ళలేదు. ఇవన్నీ ఆ ప్రాంతంలోనే మేట వేస్తాయి. దీనినే డెల్టా అంటారు. ఉదా. : గోదావరి డెల్టా, కృష్ణాడెల్టా
- బంగాళాఖాతంలో ఏర్పడే తుఫానులు జూన్-డిసెంబరు నెలల మధ్యలో సంభవిస్తాయి.
- కలుషిత నీరు త్రాగటం వలన కలరా, కామెర్లు వంటి అంటురోగాలు వస్తాయి.

**కాలాలు**

1. నైరుతీ ఋతుపవన కాలం : జూన్ - సెప్టెంబరు
2. ఈశాన్య ఋతుపవనకాలం : అక్టోబరు - నవంబరు
3. శీతాకాలం : డిసెంబరు - ఫిబ్రవరి
4. వేసవి కాలం : మార్చి - మే

- పశ్చిమ కనుమలు ఎత్తుగా ఉండడంలో నైరుతి ఋతుపవనాలు రెండుగా విడిపోతాయి.
  అవి 1. అరేబియా శాఖ 2) బంగాళాఖాతపు శాఖ.



- ఐటిసి 2 ప్రాంతం కర్కటరేఖ మరియు మకరరేఖల మధ్య కలదు. ఫలితంగా భారతదేశానికి ఋతుపవనాలు వస్తాయి.

**1. జన చక్రం అనగా**

1. ఒకసారి మాత్రమే సంభవిస్తుంది.
2. నిరంతర ప్రక్రియ కాదు.
3. చాలా అరుదుగా సంభవిస్తుంది.
4. ఒక నిరంతర ప్రక్రియ

**2. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : ఈశాన్య ఋతుపవనాల వలన తుఫానులు సంభవిస్తాయి.

కారణం (ఆర్) : బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనాల వలన.

1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం.

**3. గాలిలో తేమ, భూమిపై పడుటను ఈ విధంగా పిలుస్తారు.**

1. ఆర్ద్రత
2. హిమపాతము
3. అవపాతము
4. భాష్పీభవనము

**4. తుఫానులకు సంబంధించి సరియైనది?**

1. కాలానుగుణంగా సంభవించవు
2. కాలానుగుణంగా సంభవిస్తాయి.
3. వరదల సమయంలో భోజనం అతిగా చేయాలి
4. డయేరియా వచ్చినపుడు టీ త్రాగగూడదు.

**5. క్రింది వాటిని జతపరుచుము.**

| | |
|---|---|
| 1. ఆర్ద్రత | ఎ. గాలిలోకి చేరిన నీటి ఆవిరి |
| 2. ద్రవీభవనం | బి. నీటి ఆవిరి తిరిగి నీరుగా మారడం. |
| 3. మేఘాలు | సి. గాలి పై భాగములో వేలాడుతున్న చిన్నచిన్న నీటి బిందువుల సమూహం |
| 4. భాష్పీభవనం | డి. జలవనరుల నుండి నీరు ఆవిరిగా మారడం. |

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3 1-బి,2-డి,3-ఎ,4-సి
4. 1-సి,2-డి,3-బి,4-ఎ

**6. వరద మైదానాలు ఇక్కడ ఏర్పడును.**

1. నది చివర ఒడ్డుపైన
2. సముద్రపు అంచున
3. నది మధ్య భాగంలో
4. నది ఒడ్డుకు, నది ప్రధాన కాలువకు మధ్య

**7. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : గోదావరి మరియు కృష్ణా నదుల వలన డెల్టాలు ఏర్పడుతున్నాయి.

కారణం (ఆర్) : నది సముద్రానికి దగ్గరైనపుడు నెమ్మదిగా ప్రవహిస్తుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఏ)కు (ఆర్) సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కు (ఆర్) సరైన వివరణ
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**జవాబులు :** 1)4, 2)1, 3)3, 4)2, 5)1, 6)4, 7)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

## SSC, RRB, PSC Police, Bank Exams

## REASONING Mising Numbers

(Continued from last week...)

Q. 126, 64, 72, 171, ?, 6109.
Find the missing number ?
A) 748 B) 648
C) 948 D) 848 E) 628
Ans. : (A) 748.
Explanation :
$126 \times 0.5 + 1^3 = 63 + 1 = 64$
$64 \times 1 + 2^3 = 64 + 8 = 72$
$72 \times 2 + 3^3 = 144 + 27 = 171$
$171 \times 4 + 4^3 = 684 + 64 = 748$
$748 \times 8 + 5^3 = 5984 + 125 = 6109$

Q. 8,32,67, 115, 178, ?
A) 255 B) 249 C) 258
D) 261 E) 238
Ans. : 258
Explanation :
$8 + (5^2 - 1) = 8 + 25 - 1 = 8 + 24 = 32$
$32 + (6^2 - 1) = 32 + (36 - 1) = 32 + 35 = 67$
$67 + (7^2 - 1) = 67 + (49 - 1) = 67 + 48 = 115$
$115 + (8^2 - 1)$
$= 115 + (64 - 1) = 115 + 63 = 178$
$178 + (9^2 - 1) = 178 + (81 - 1)$
$= 178 + 80 = 258$

Q. Find the missing number :
218, 270, 333, 409, 500?
A) 722 B) 686 C) 712
D) 608 E) 618
Ans. : (D) 608
Explanation :
218 270 333 409 500 608
52 63 76 91 108
11 13 15 17

Q. 1944, 968, 480, 236, 114, ?.
Find the Missng number ?
A) 53 B) 60
C) 65 D) 70 E) 49
Ans. : (A) 53
Explanation :
1944/2 - 4 = 972-4=968
968/2 - 4 = 484 - 4 = 480
480/2 - 4 = 240-4=236
236/2 - 4 = 118-4 = 114
114/2 - 4 = 57-4
= 53 is missing number.

Q. 6, 25, 102, 411, 1648, ?
A) 2891 B) 3765 C) 6597
D) 5298 E) 4297
ANS. (C)
Explanation :
$6 \times 4 + 1 = 24 + 1 = 25$
$25 \times 4 + 2 = 100 + 2 = 102$
$102 \times 4 + 3 = 408 + 3 = 411$
$411 \times 4 + 4 = 1644 + 4 = 1648.$
$1648 \times 4 + 5 = 6592 + 5$
$= 6597$ is missing number.

Q. 2,10,70, ?, 10010, 170170.
Find the missing number :
A) 140 B) 560
C) 630 D) 420
E) 770
Ans. : (E) 770
Explanation :
$2 \times 5 = 10$
$10 \times 7 = 70$
$70 \times 11 = 770$ is missing number
$770 \times 13 = 10010$
$10010 \times 17 = 170170$



Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College
(Autonomous),
Madanapalli

**రచనలకు ఆహ్వానం**

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# కడప, ప్రొద్దుటూరు ఎంఈఓలను సస్పెండ్ చేయాలి

## డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుకు యుటిఎఫ్ వినతి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ బదిలీలలో ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించవలసిన స్థానాల కంటే అధికంగా కేటాయించి, బదిలీల చట్టం-2025ను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు గంగిరెడ్డి, సావిత్రమ్మలను సస్పెండ్ చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు డిమాండ్ చేశారు. కడపలోని స్కాట్ హాలు నందు విద్యాశాఖ నిర్వహిస్తున్న బదిలీల్లో ఎంఈఓలు వ్యవహరించిన తీరు వల్ల ఉపాధ్యాయులకు జరిగిన తీవ్ర నష్టాన్ని వివరిస్తూ బుధవారం ఉదయం కలెక్టరేట్లో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బదిలీల చట్టం-2025 ప్రకారం ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఒక పాఠశాలలో 40 శాతానికి మించి పోస్టులు కేటాయించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ కడపప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారులు చట్టాన్ని బేఖాతాలు చేస్తూ ప్రిఫరెన్షియల్ కేటగిరీకి ఇష్టారాజ్యంగా పోస్టులు కేటాయించారన్నారు. మంగళవారం చేపట్టిన మాన్యువల్ కౌన్సిలింగ్ నందు కడప, ప్రొద్దుటూరు మండలాల పరిధిలో నిబంధనల కంటే ఎక్కువ పోస్టులను ప్రిఫరెన్షియల్ కేటగిరీలో చూపించి జనరల్ కేటగిరిలో ఉన్నవారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. మండల విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు పదిమంది జనరల్ కేటగిరి ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతోపాటు మధ్య రాత్రి 1:30 వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిలిచిపోయి ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురయ్యారన్నారు. అధికారులు జరిగిన తప్పును గుర్తించి, కౌన్సిలింగ్ ను రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, తప్పును సరి చేయకుండా అర్ధ రాత్రి తర్వాత బదిలీల ప్రక్రియను కొనసాగించడం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి బదిలీల చట్టాన్ని ఉల్లంఘించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన ఉపాధ్యాయులకు తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు జరిగిన నష్టాన్ని రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ తోపాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుక వెళుతున్నట్లు వారు వివరించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయకపోతే యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్ లు పాల్గొన్నారు.

# హెూమ్ గార్డుల ఐకమత్యం భేష్

## హెూమ్ గార్డులను అభినందించిన ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్



కడప క్రైమ్ - మేజర్ న్యూస్ ప్రొద్దుటూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన హెూమ్ గార్డు బి. శ్రీనివాసులుకు తోటి హెూమ్ గార్డులు అండగా నిలిచారు. జిల్లాలోని హెూమ్ గార్డులు అందరూ ఒక రోజు వేతనం రూ. 4,11,090 సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం రూ. 4,11,090 చెక్కును జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్‌కుమార్ చేతుల మీదుగా అందచేశారు. హెూమ్ గార్డ్స్ అందరినీ జిల్లా ఎస్.పి ప్రత్యేకంగా అభినందించారు. రిటరైన హెూ మ్ గార్డు బి. శ్రీనివాసులు కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్య క్రమంలో ఆర్.ఐ శ్రీశైల రెడ్డి పాల్గొన్నారు.

# అందరికీ అందేలా కేంద్ర ప్రభుత్వం పథకాలు

## బీజేపీ నేతలు ఆదినారాయణ రెడ్డి.వెంకట సుబ్బారెడ్డి



కడపఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) నగరంలో భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల వికసిత భారత్ సంకల్ప సభ కార్యక్రమం 6వవార్డ్‌లో గల లక్ష్మి లాస్య కల్యాణ మండపం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదినారాయణరెడ్డి ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగళ శశిభూషణ్ రెడ్డితో కలిసి 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనుల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, జిల్లాలోని రాష్ట్ర, జిల్లా నాయకులు, మోర్చాల నాయకులు బాలకృష్ణ యాదవ్.సింగారెడ్డి రామ చంద్రారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 30 సం॥ల స్మశాన సమస్య తీర్చిన ఎమ్మెల్యే పుట్టా

## గ్రామస్తుల కళ నెరవేర్చిన ఎమ్మెల్యే పుట్టా

## ఎమ్మెల్యే పుట్టాకు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారి మఠం లో 30 సంవత్సరాలుగా ఉన్న స్మశాన ఆక్రమణ సమస్యను పరిష్కరించిన మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్. బ్రహ్మంగారి మఠం మండలం సోమిరెడ్డిపల్లె పంచాయతీ లోని స్థానిక బ్రహ్మంగారిమఠం లో ఉన్న అన్ని కులాలకు కలిపి ప్రభుత్వం వారు 464 సర్వే నంబర్ లో 10.5 ఎకరాలు ప్రభుత్వ భూమిని దాదాపు 40 సంవత్సరాల క్రితం స్మశానానికి కేటాయించారు. అయితేకాలాను గుణంగా భూములు రేట్లు పెరగడంతో స్థానిక భూ కబ్జా రాయుళ్ల కన్ను ఖాలిగా ఉన్న భూమిపై పడింది. భూకబ్జా రాయుళ్లు కొందరు స్మశాన భూమిని ఏడు ఎకరాలు కబ్జా చేసి సాగుచేసుకున్నారు. వారిని ఖాళీ చెపించుటకు గ్రామంలోని పెద్దలు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసిన భూ కబ్జా రాయుల్ల ఆర్థిక బలం, అంగబలం ముందు చట్టం వారి చుట్టం అయింది.



**ఎమ్మెల్యే పుట్టా చెప్పాడంటే చేస్తాడంతే..**

మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఏదైనా ప్రజలకు హామీ ఇచ్చాడు అంటే దానిని చేసి చూపిస్తాడు అని ప్రజలు ఆనందంగా అన్నారు. పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలి చిన వెంటనే మైదుకూరు నియోజక వర్గంలోని ఆక్రమణకు గురైన స్మశానాలన్ని క్లియర్ చేసే పనిలో పడ్డారు. దానిలో భాగంగానే బ్రహ్మం గారి మఠం లోని స్మాసానాన్ని ఆక్రమణ దారులనుండి కాపాడి ప్రజల కు అప్పచెప్పారు. కార్యక్రమం మండల రెవిన్యూ అధికారులు ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోకి దిగి పనులు చేసారు, కార్యక్రమంలో గ్రామం లోని అన్నికులాల ప్రజలు పాల్గొని అధికారులకు సహకరించారు.

# అమరావతిపై కించపరిచే వ్యాఖ్యలు హేయం

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: అమరావతి పై కించపరిచే వ్యాఖ్యలు హేయమని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగా రెడ్డి, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మల్లెల లక్ష్మి ప్రసన్న పేర్కొన్నారు. బుధవారం ఈ విషయమై వారు మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా విచిత్రమైన పరిస్థితి ఏర్పడిందని, చివరికి సభ్య సమాజానికి ఆధారమైనటువంటి అమరావతి రాజధాని ఒక రాజకీయ పార్టీ కోసం మహిళల శీలాన్ని హరించి వేసే విధంగా సాక్షి టీవీ డిబేట్లో యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు కృష్ణంరాజు వ్యవహరించిన తీరు ఇంకా రాష్ట్రంలోనే కాదు దేశంలోనే కాదు ఏ దేశంలో కూడా అది సభ్య సమాజం మచ్చుకు కూడా ఆమోదించే పరిస్థితి కాదని తెలిపారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం గెలిస్తే అరాచకాలు చేయాలా, ఓడిపోతే ప్రజల కోసం పనిచేసే పార్టీలు గానీ ప్రాంతాలు గాని పరిపాలన జరగకుండా చేయాలా తాము మాత్రమే పరిపాలన చేస్తామని, తమ మాదిరి తెలుగుదేశం పార్టీ గాని, చంద్రబాబు నాయుడు, ఎన్టీఆర్ కానీ పరిపాలన చేయలేదని జరిగినటువంటి కుట్రలో భాగమే సాక్షి టీవీలో యాంకర్ కొమ్ములపాటి శ్రీనివాసరావు, కృష్ణంరాజు రాజధాని మహిళలను వ్యభిచారులుగా వ్యక్తిగతంగా మొత్తం రాజధాని మహిళలే వ్యభిచారులు అనే విధంగా చెప్పడం దారుణమన్నారు. అన్ని సామాజిక వర్గానికి 30వేల ఎకరాలు, ఎకరాకు ఒకరు చొప్పున వుంటారని, ఆ విధంగా వాళ్లు తరతరాల కష్టార్జితం వాళ్ల పిల్లల భవిష్యత్తు కూడా ఆలోచించకుండా రాష్ట్ర భవి ష్యత్తుకు తెలుగువారి భవిష్యత్తు అందరికి రాజధాని కావాలా అటు వంటి వాళ్ళ నిజంగా చరిత్రలో శాశ్వతంగా ఉండేటట్టు వాళ్ళని సన్మా నించాలన్నారు. వారి గురించి భావితరాలకు కూడా తెలియాలని, అవి తెలియక పోగా వాళ్ళ ఉనికిని ప్రశ్నించే విధంగా అసలు రాజధానిలో అమరావతి నిర్మాణం కోసం చేసేటువంటి త్యాగం, అసలు వాళ్ళను మనిషి కింద కూడా లెక్క లేకుండా మహిళల జీవితాంతం కూడా మనోవేదనకు గురై ఎంతో బాధపడి వారు వారి పిల్లలు ఎంతో బాధ పడ్డారన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి ఆయన మహిళలను గయ్యాలి, రాక్షసులు సంకరజాతులు, ఇవి జగన్మోహన్ రెడ్డి ఆయన రెచ్చగొడితేనే ఒక పెద్ద ప్లాన్ ప్రకారం 2019 ఎన్నికల తర్వాత చంద్రబాబు నాయుడుని, లోకేష్‌ని, రామోజీరావుని, రాధా కృష్ణని, అచ్చం నాయుడుని, ఇంకా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆయన మీద వింత యుద్ధం చేయించింది అందరికి తెలుసన్నారు. అసెంబ్లీలో తెలుగు వారి మనోభావా లను గాయపరచే విధంగా, వ్యాఖ్యలు చేసినా జగన్ వారిపై చర్యలు తీసుకోకుండా, సమర్థించి, సజ్జల రాజధాని మహిళలను రాక్షసులు, దయ్యాలకు పుట్టిన సంకరజాతి అనడం సరికాదన్నారు.

# పౌర్ణమి సందర్భంగా రతనాల స్వామి ఆలయంలో కుంకుమార్చన



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పౌర్ణమి సందర్భంగా బుధవారం స్థానిక పాత మార్కెట్‌లో వున్న రతనాల వెంకటేశ్వర స్వామి, లలితాదేవి (అన్నా చెల్లెలు) ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు. ప్రాతఃకాలం నుండే ఆలయ మూల విరాట్టులకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి నిర్వహించారు. సాయంత్రం లలితాదేవి మూల విరాట్టుకు విశేష అలంకరణ నిర్వహించి మహిళలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.